సామాన్యుడి ఆయుధం

# ప్రజల అస్త్రం

T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
పేజీలు : 8
prajalaastram999@gmail.com




విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606



ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 306 పేజీలు: 6 గురువారం 20 -3-2025 వెల: 5/రూ -

# గేట్స్ ఫౌండేషన్‌తో ప్రభుత్వం ఒప్పందం

విద్య, వైద్యం, సాగు రంగాల్లో టెక్నాలజీ వినియోగానికి సహకారం

ఢిల్లీలో బిల్ గేట్స్‌తో చంద్రబాబు భేటీ.. ఈ ఒప్పందం చరిత్రాత్మకం

స్వర్ణాంధ్ర సాధనలో కీలక పాత్ర

అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఆధునిక టెక్నాలజీ వినియోగం

సమర్ధంగా, వేగవంతంగా సేవలు.. త్వరలో రాష్ట్రానికి బిల్ గేట్స్ రాక

1995 నుంచి స్నేహ బంధం: సీఎం

టెక్నాలజీ వినియోగంలో చంద్రబాబు దార్శనికుడు: గేట్స్

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌తో 'గేట్స్ ఫౌండేషన్' చేతులు కలిపింది. కీలక రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు, సమర్ధంగా సేవలందించడంలో ప్రభుత్వానికి సహకరించేందుకు

4లో

# అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన

## ఆరు గ్యారెంటీలు లక్ష్యంగా బడ్జెట్

## అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టితో కేటాయింపులు

బడ్జెట్ మొత్తంగా రూ.3,04,965 కోట్లు

మూలధన వ్యయం రూ.36,504 కోట్లు

రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు

మహాలక్ష్మి పథకం కింద రూ.5,005 కోట్లు

మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు

మద్యం ఆదాయంతోనే చక్కబెట్టే యత్నాలు

రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన భట్టి విక్రమార్క



హైదరాబాద్: అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన.. తమ ప్రాథమ్యాలని, ఈ మూడు అంశాలతో కూడిన తమ పాలన నమూనా యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచేలా ముందుకు సాగుతున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల కారణంగా..

- మిగతా 2,వ పేజీలో



4లో

# 9 నెలల అనంతరం భూమ్మీదికి సునీతా విలియమ్స్

అంతరిక్షం నుంచి తిరిగొచ్చిన మరో ముగ్గురు

ఫ్లోరిడా సమీపంలో సముద్రంలో దిగిన క్రూ డ్రాగన్

తెల్లవారుజామున 3:27 గంటలకు సేఫ్ ల్యాండింగ్

వ్యోమగాములకు స్వాగతం పలుకుతూ ట్రంప్ పోస్ట్

అధ్యక్షుడు మాటిచ్చారు.. నిలబెట్టుకున్నారు: వైట్‌హౌస్

రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ అభినందనలు

# పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ జనం

## బడ్జెట్ ఆరు గ్యారెంటీలను విస్మరించింది

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పై కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర బడ్జెట్.. రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం అంటూ మండిపడ్డారు. అంచనాలు భారీగా ఉన్నా, కేటాయింపుల అమల్లో మాత్రం 'సారీ' అని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు.

4లో

# ఉస్మానియా ఉద్రిక్తం

రాస్తారోకో.. అరెస్టులతోఅట్టుడికిన వర్సిటీ క్యాంపస్

ప్రభుత్వ దిష్టిబొమ్మ, బడ్జెట్ ప్రతుల దహనాలు

ఏబీవీపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

ఎమ్మెల్సీ కోదండరామ్‌ను కలిసిన విద్యార్థి జేఏసీ నేతలు

సీపీఐ ఎమ్మెల్యే కూనంనేనికి పీహెచ్‌డీ స్కాలర్స్ వినతిపత్రం

నేడు ఓయూ బంద్‌కు వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు



# అశోక్ లేల్యాండ్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్

వైసీపీ పాలనలో పారిశ్రామికరంగం దెబ్బతింది

పలు సంస్థలు రాష్ట్రం వదిలి వెళ్లిపోయాయి

చంద్రబాబు సీఎం కావడంతో మళ్లీ ఏపీ బ్రాండ్

పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని కల్పిస్తున్నాం

వ్యాపార అనుకూల వాతావరణం సృష్టిస్తున్నాం

ప్రభుత్వంపై నమ్మకంతో 7 లక్షల కోట్ల పెట్టుబడులు

విజయవాడ: అశోక్ లేల్యాండ్ ప్రారంభంతో ఏపీలో పారిశ్రామిక నవశకం ప్రారంభమైందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆ సంస్థ ప్రారంభం కావటం రాష్ట్ర పారిశ్రామికరంగ భవిష్యత్తుకు దిక్సూచిగా నిలుస్తుందని చెప్పారు. విజయవాడ మల్లవల్లిలో అశోక్ లేల్యాండ్ బస్ బాడీ ప్లాంట్‌ను బుధవారం లోకేశ్ ప్రారంభించారు. అంతకుముందు ఆ కంపెనీ తయారు చేసిన డబుల్ డెక్కర్ బస్సులో ప్లాంటును సందర్శించారు. ఆవరణలో మొక్క నాటారు.

4లో

# కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింత



ఎపి, తెలంగాణ పిటిషన్లపై సుప్రీం విచారణ

రెండు వారాల్లో కౌంటర్ వేయాలని నోటీసులు

న్యూఢిల్లీ: కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది.

4లో



# మహిళ మెడలో గొలుసు చోరీ

**కొవ్వూరు అస్త్రం ప్రతినిధి:** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు పట్టణంలో మహిళ మెడలో నుంచి గొలుసు లాక్కెళ్ళిన ఘటన కలకలం రేపింది. కొవ్వూరు పట్టణానికి చెందిన కుందుల పద్మ కుమారి (55)అనే మహిళ ఏసిఆర్ లాడ్జి సమీపంలోని మినీ బైపాస్ రోడ్ లో సాయంత్రం వాకింగ్ చేస్తుండగా వెనకనుంచి వచ్చిన అగంతకుడు వాకింగ్ చేస్తున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కుని వెళ్తుండడంతో మహిళ కేకలు వేస్తుండగా అతడా చైన్ జేబులో పెట్టుకుని మోటార్ సైకిల్ పై వెళ్ళిపోయాడు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వం, కొవ్వూరు డిఎస్పి దేవ కుమార్ లు సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. చైన్ స్నాచింగ్ ఏ విధంగా జరిగిందనేది మహిళ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.

# 9 నెలల అనంతరం భూమ్మీదికి సునీతా విలియమ్స్

న్యూఢిల్లీ: తొమ్మిది నెలల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. ఎనిమిది రోజుల పర్యటన నిమిత్తం అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎసఎస్) వెళ్లి 286 రోజులపాటు అక్కడే చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ ఎట్టకేలకు సురక్షితంగా భూమికి చేరుకున్నారు. ఆమెతోపాటు నాసాకు చెందిన బుచ్ విల్మోర్, కమాండర్ నిక్ హేగ్, రష్యా వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్ భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3:27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో సముద్ర జలాల్లో దిగారు. అంతరిక్షం నుంచి 17 గంటల ప్రయాణం అనంతరం స్పేస్ఎక్స్‌కు చెందిన క్రూ-9 డ్రాగన్ వారిని క్షేమంగా భూమిపైకి తీసుకొచ్చింది.

# పెనంలో నుంచి పొయ్యిలో పడ్డ జనం

**(మొదటి పేజీ తరువాయి)**

'అట్టహాసంగా ప్రకటించిన గ్యారెంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన. అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసింది. పదేళ్లపాటు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అఖాతంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపైనుంచి పొయ్యిలోకి పడేసినట్లు చేసింది. గతేడాది బడ్జెట్ పెట్టినపుడు.. తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. మరి 15 నెలలపాటు పాలించిన తర్వాత కూడా 6 గ్యారెంటీలు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. అంకెల గారడీ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిన బడ్జెట్ ఇది. ఎన్నికల హామీలపై ప్రజలు ఆశలు వదులుకోవాలని తెలంగాణ బడ్జెట్ నిరూపించింది. ప్రభుత్వ ఆదాయం, రాబడిపై కనీస అవగాహన లేకుండా అంచనాలు రూపొందించారు. 2024-25 బడ్జెట్ లో జీఎస్టీ ఆదాయాన్ని రూ.58,594 కోట్లుగా చూపించారు. కానీ సవరించిన అంచనాల్లో.. రూ.5వేల కోట్లు తగ్గించి.. రూ.53,665 కోట్లుగా వెల్లడించారు. అంటే దాదాపు 8.5% శాతం జీఎస్టీ వసూళ్లు తగ్గాయి. దీనికి కారణాలు రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి. 2025-26 సంవత్సరానికి గానూ రూ.59,704 కోట్ల జీఎస్టీ వసూళ్లు ఉంటాయని బడ్జెట్లో పేర్కొన్నారు. ఇందులో లెక్కలు పెంచి ఎంత రాశారో అర్థం కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం అంచనాలను మించి అత్యుత్సాహంతో లెక్కలను ప్రకటించింది. రాష్ట్రంలో మద్యం వినియోగాన్ని పెంచి దాని ద్వారా ఆదాయం పెంచుకోవడంపైనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టిపెట్టడం దురదృష్టకరం. 2024-25లో ఎక్సైజ్ టాక్స్ ద్వారా రూ.25,617 కోట్ల అంచనాలు ప్రకటించిన సర్కారుకు.. ఈసారి బడ్జెట్‌లో.. రూ.27,623 కోట్ల ఆదాయాన్ని ఎక్సైజ్ ద్వారా రావొచ్చని అంచనా వేస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రజలను మద్యానికి బానిసలు చేసి ప్రజల ఆర్థిక వనరులను కొల్లగొట్టాలనేది కాంగ్రెస్ సర్కారు ఆలోచన స్పష్టంగా కనబడుతోంది. ఇలా ప్రతిచోటా అంచనాలను పెంచి రాష్ట్ర ఆదాయాన్ని దాదాపు 12% ఎక్కువగా చూపిస్తున్నారు. రైతులను, యువతను, విద్యార్థులను, మహిళలను, వృద్ధులను, ఉద్యోగులను ఇలా ప్రతి వర్గాన్ని అత్యంత దారుణంగా మోసం చేస్తూనే ఉన్నారు. నిరుద్యోగ భృతి గురించి మొత్తం బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా పేరుకైనా లేదు. గత బడ్జెట్‌లో 60వేల కోట్ల అప్పులు తీసుకుంటామని చెప్పి.. లక్షన్నర కోట్ల అప్పులు తీసుకున్నారు. (స్పెషల్ పర్పస్ వెహికల్స్ పేరుతో తీసుకున్న రుణాలు కలుపుకుని) ఇప్పుడు 74 వేల కోట్లు అని చెప్పారు. అంటే ఇది 2.25 లక్షల కోట్లు దాటిపోతుంది.

# ఉస్మానియా ఉద్రిక్తం

**(మొదటి పేజీ తరువాయి)**

ఉస్మానియా యూనివర్సిటీ: ఆందోళనలు.. రాస్తారోకోలు.. దిష్టి'మ్మ, బడ్జెట్ ప్రతుల దహనాలు.. సంతకాల సేకరణ.. విద్యార్థి నాయకుల అరెస్టులతో ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ బుధవారం అట్టుడికింది. క్యాంపస్‌లో నిరసన ప్రదర్శనలపై నిషేధం విధిస్తూ జారీచేసిన సర్క్యులర్‌ను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజీ సమీపంలో రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి, వైస్‌చాన్స్‌లర్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సర్క్యులర్‌ను వెనక్కు తీసుకునేలా వర్సిటీ యాజమాన్యాన్ని ఒప్పించాలని ఎమ్మెల్సీ ప్రొ.కోదండరామ్‌ను కలసి విద్యార్థి జేఏసీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఇదే డిమాండ్‌తో ఏబీవీపీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును వెనక్కు తీసుకోవాలని మాల స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యారంగానికి బడ్జెట్‌లో తక్కువ శాతం నిధులు కేటాయించారని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.

# గేట్స్ ఫౌండేషన్‌తో ప్రభుత్వం ఒప్పందం

ముందుకు వచ్చింది. ఆరోగ్య సంరక్షణ, మెడికల్ టెక్నాలజీ, విద్య, వ్యవసాయం వంటి రంగాల్లో టెక్నాలజీ వినియోగం పెంపొందించడం, కృత్రిమ మేధ (ఏఐ) వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ఉమ్మడి కార్యాచరణ ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ నిర్ణయించాయి. బుధవారం ఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు, గేట్స్ ఫౌండేషన్ అధినేత, మైక్రోసాఫ్ట్ సంస్థ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ సమావేశమయ్యారు. దాదాపు గంట సేపు కీలక చర్చలు జరిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ అవగాహన ఒప్పంద పత్రం (ఎంఓయూ)పై సంతకాలు చేశాయి. ఆయా రంగాల్లో ఖర్చు తగ్గించడంతో పాటు విస్తృత ప్రయోజనాలు కలిగేలా పనిచేయనున్నాయి.

అభివృద్ధి లక్ష్యాలు సాధిస్తాం

బిల్ గేట్స్‌తో సమావేశం తర్వాత చంద్రబాబు మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. బిల్ గేట్స్‌తో సమావేశం అద్భుతంగా, ఫలవంతంగా జరిగిందని, తమ మ?ధ్య కుదిరిన ఒప్పందం చరిత్రాత్మకమైనదని అభివర్ణించారు. 1995 నుంచీ బిల్ గేట్స్‌తో తనకు స్నేహ సంబంధాలున్నాయని, తమ భేటీ కొనసాగుతూ వస్తోందని గుర్తు చేసుకున్నారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన విషయంలో ప్రజా సంక్షేమం, సేవలు సమర్థంగా, వేగంగా అందించేందుకు అధునాతన టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. భవిష్యత్‌లో ఎదుర్కొనే సమస్యలను కూడా దీనివల్ల పరిష్కరించడం సాధ్యమవుతుందన్నారు. 2047 కల్లా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించాలనే లక్ష్యానికి తన ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని, తమ లక్ష్యం సాధించేందుకు బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో ఏర్పడిన ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని ఆకాంక్షించారు. తనకు సమయం ఇచ్చి తన అభిప్రాయాలను పంచుకున్నందుకు, ఏపీ ప్రగతికి మద్దతు ఇస్తున్నందుకు బిల్ గేట్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేందుకు అంగీకరించారని, తిరుపతిని కూడా సందర్శించాలని కోరానని చంద్రబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు గేట్స్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యం ఎంతో తోడ్పడుతుందన్నారు. ఈ ఎంఓయూ ద్వారా ఏఐ ఆధారిత పాలన, ఆరోగ్య, వ్యవసాయ, విద్యా రంగాల్లో గణనీయమైన ఫలితాలను సాధించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలోనే కాదు, దేశంలో కూడా అనుసరించదగ్గ ప్రభావం చూపుతుందని చంద్రబాబు చెప్పారు. ఎంఓయూ ప్రకారం ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన రంగాల్లో అధునాతన టెక్నాలజీని అందించే భాగస్వామ్య సంస్థలను గేట్స్ ఫౌండేషన్, ఏపీ ప్రభుత్వం గుర్తిస్తాయని, ఈ సంస్థలకు ఫౌండేషన్ మద్దతు అందిస్తుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఆరోగ్య రంగంలో అధునాతన టెక్నాలజీ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్టు వివరించాయి. వ్యవసాయ రంగంలో ఏఐ ఆధారిత సలహా వేదికలతో పాటు వ్యవసాయాన్ని, వనరుల నిర్వహణను సమర్థంగా చేపట్టేందుకు ఉపగ్రహ ఆధారిత వ్యవస్థలను ఏర్పాటు చేస్తారని తెలిపాయి.

వినూత్న సాంకేతిక పరిష్కారాల ద్వారా అభివృద్ధి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక దృక్పథంతో కోరుకోవడం హర్షణీయమని బిల్ గేట్స్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ మధ్య భాగస్వామ్యం ప్రోత్సాహకరంగా ఉందన్నారు. తక్కువ ఖర్చుతో కూడిన, స్థానికంగా ఉత్పత్తి చేసే వైద్య పరికరాల ద్వారా అణగారిన వర్గాల ప్రజల జీవితాలను మెరుగుపరచాలని నిర్ణయించడం ముఖ్యమైన విషయమన్నారు. తర్వాత చంద్రబాబు అమరావతి బయలు దేరారు. సమావేశంలో కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, ఎంపీ కృష్ణదేవరాయలు, రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్, సీఎంవో అధికారులు, గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన

హైదరాబాద్: అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన.. తమ ప్రాథమ్యాలని, ఈ మూడు అంశాలతో కూడిన తమ పాలన నమూనా యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచేలా ముందుకు సాగుతున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల కారణంగా.. గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలన పర్యవసానాలను మార్చుకునేందుకు కొంత ఇబ్బంది ఎదురైందని, అయినా 'చేతి'లో ఉన్న మిగతా కాలంలో పాలనను పరుగుపెట్టిస్తామని చెప్పారు. "రాష్ట్రం పురోగమించేందుకు వేస్తున్న అడుగుల్లో మాకు ఎన్నో అవరోధాలు ఎదురవుతున్నాయి. గత పాలకులు సృష్టించిన సవాళ్లన్నింటినీ సమర్థంగా ఎదుర్కొంటూ మా పాలన సత్తా చాటుతున్నాం. విధ్వంసం నుంచి వికసిత తెలంగాణగా రాష్ట్రాన్ని మారుస్తున్నాం. తెలంగాణ రైజింగ్%-%2050 ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం.." అని భట్టి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పరిమాణం 200 బిలియన్ డాలర్లు అని.. పదేళ్లలో దీనిని వెయ్యి బిలియన్ డాలర్ (ట్రిలియన్ డాలర్) వ్యవస్థగా మార్చే దిశలో సాగుతున్నామని తెలిపారు. భట్టి విక్రమార్క బుధవారం 2025%-%26 ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్‌ను రూ.3,04,965 కోట్ల అంచనాలతో అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పరుగెత్తించే కార్యాచరణతో ముందుకొచ్చామ ని చెప్పారు. బడ్జెట్ ప్రసంగం భట్టి మాటల్లోనే.. "ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా, పారదర్శకత, జవాబుదారీతనంతో సాగుతున్న మా ప్రభుత్వం వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెడుతోంది. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలనా రథాన్ని పరుగులు పెట్టించడంలో సఫలీకృతం అయ్యాం. 'భారతదేశాన్ని ఒక రాజకీయ, సామాజిక, ఆర్థిక న్యాయం అమలు చేసే పటిష్టమైన ప్రజాస్వామ్య దేశంగా చూడాలనుకుంటున్నా'అని నాడు అంబేద్కర్ పేర్కొన్నారు. రాజ్యాంగ నైతికతను పదే పదే నొక్కిచెప్పారు. ఆ నైతిక విలువలనే పాటిస్తూ ప్రజాపాలన సాగిస్తున్నాం. దశాబ్దకాలం వ్యవస్థల విధ్వంసం, ఆర్థిక అరాచకత్వంతో ఛిద్రమైన తెలంగాణ పాలనా, ఆర్థిక వ్యవస్థలను గాడిలో పెడుతూ ముందుకు సాగుతున్నాం.

**స్వార్థపరుల అబద్ధపు ప్రచారం..**

నిజం కూడా ప్రతి రోజూ ప్రచారంలో ఉండాలి. లేదంటే అబద్ధమే నిజంగా మారి రాష్ట్రాన్ని, దేశాన్నే కాదు ప్రపంచాన్ని కూడా నాశనం చేస్తుంది. ప్రభుత్వం చేసే ప్రతి చర్యను శంకిస్తూ, నిరాధార విమర్శలు చేయడమే కొందరు పనిగా పెట్టుకున్నారు. సోషల్ మీడియాలో, సొంత పత్రికలలో అబద్ధపు వార్తలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఈ కుట్రను సమర్థంగా తిప్పికొడుతూ, వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుంచడం మా బాధ్యత. ప్రజలకు వాస్తవాలు చెప్పకపోతే.. ఆ స్వార్థపరులు ప్రచారం చేసే అబద్ధాలే నిజాలుగా భ్రమించే ప్రమాదం ఉంది.



**కేవలం కేటాయింపులకే పరిమితం కాదు..**

మేం బడ్జెట్‌లో ప్రస్తావించిన ప్రణాళికలు కేవలం ఆర్థిక కేటాయింపులు మాత్రమే కాదు. అవి సమాన అభివృద్ధికి, ఆర్థిక స్థిరత్వానికి, సామాజిక న్యాయానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. మా ప్రభుత్వం సామాజిక న్యాయం, అభివృద్ధి, సంక్షేమ సమ్మిళిత విధానాలతో ప్రగతివైపు అడుగులు వేసేందుకు నిర్విరామంగా కృషి చేస్తోంది. రైతులు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, దినసరి కూలీలు, ఐటీ నిపుణులు.. ఇలా ప్రతి ఒక్కరినీ ఈ పథకాలు బలోపేతం చేస్తాయి. సమష్టి కృషితో తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది.

**జాతీయ సగటు కంటే మన వృద్ధి రేటు ఎక్కువ**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో వేగంగా వస్తున్న మార్పుల పర్యవసానాలను సమర్థంగా ఎదుర్కొంటూ.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ స్థిరమైన వృద్ధిని సాధిస్తోంది. 2024%-%25లో తెలంగాణ జీఎస్‌డీపీ ప్రస్తుత ధరల ప్రకారం రూ.16,12,579 కోట్లు. గత సంవత్సరంతో పోలిస్తే 10.1 శాతం వృద్ధిరేటు నమోదైంది. ఇదే సమయంలో దేశ జీడీపీ వృద్ధిరేటు 9.9 శాతంగానే ఉంది.

2024%-%25లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.3,79,751, వృద్ధిరేటు 9.6 శాతం అయితే.. దేశ తలసరి ఆదాయం రూ.2,05,579, వృద్ధి రేటు 8.8 శాతం మాత్రమే. దేశ తలసరి ఆదాయంతో పోల్చితే తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,74,172 (1.8 రెట్లు) మేర ఎక్కువగా ఉంది. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు న్యాయమైన భాగం దక్కాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 16వ ఆర్థిక సంఘానికి సమర్పించిన సమగ్ర నివేదికలో కోరింది.

# అశోక్ లేల్యాండ్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్

రిబ్బన్ కట్ చేసి ప్లాంటును ప్రారంభించారు. తర్వాత అశోక్ లేల్యాండ్ తయారు చేసిన ఎంఎసఆర్టీసీ బస్సులను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో లోకేశ్ మాట్లాడారు. 'టీడీపీ ప్రభుత్వ హయాంలో మల్లవల్లిలో 1,360 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఇండస్ట్రియల్ పార్క్‌ను వైసీపీ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసింది. టీడీపీ ప్రభుత్వం 450కు పైగా కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటే వైసీపీ వేధింపుల కారణంగా చాలావరకు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రాలేదు. ఆ పాలనలో నష్టపోయిన పారిశ్రామిక సంస్థల్లో అశోక్ లేల్యాండ్ కూడా ఒక టి. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీలోనే అత్యధిక పన్ను చెల్లింపుదారులలో ఒకరైన అమరరాజా, లులు వంటి భారీ పెట్టుబడిదారీ సంస్థలు తీవ్ర సవాళ్లను ఎదుర్కొన్నాయి. జాకీ వంటి కంపెనీలు కూడా పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. చంద్రబాబు ముఖ్యమంత్రి కావటంతో మళ్లీ ఏపీకి 'బ్రాండ్' వచ్చింది. అశోక్ లేల్యాండ్ అత్యాధునిక బస్సు తయారీ కర్మాగారం ప్రారంభోత్సవానికి రావటం గొప్పగా భావిస్తున్నా. పాదయాత్ర సందర్భంగా మల్లవల్లికి వచ్చినపుడు అశోక్ లేల్యాండ్‌ను తిరిగి తీసుకువస్తానని హామీ ఇచ్చాను. ఆ ఎన్నికల హామీ నెరవేరినందుకు సంతోషంగా ఉంది' అని చెప్పారు. ఐదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చామని లోకేశ్ గుర్తుచేశారు. 'రాష్ట్రానికి కొత్త పెట్టుబడుదారులను ఆహ్వానించే ముందు వారిలో విశ్వాసాన్ని కలిగించే చర్యలు చేపడుతున్నాం. ఈ ప్లాంట్ అశోక్ లేల్యాండ్‌కు మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. కేటాయించిన 75 ఎకరాల్లో మొదటి ఫేజులో 40 ఎకరాల్లో ప్లాంటును అభివృద్ధి చేశారు. ఈ ప్లాంట్‌కు ఏటా 4,800 బస్సులను ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంది. మొదటిదశలో 600 ఉద్యోగాలు వచ్చాయి. రెండో దశలో 2 వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పారిశ్రామికవేత్తలలో విశ్వాసాన్ని పునరుద్ధరించడంపై దృష్టి సారించాం. ఫలితంగా ఆర్సెలర్ మిట్టల్, టాటా పవర్ వంటి ప్రధాన సంస్థలు రూ.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి. ఈ కంపెనీల ద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి.

# కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింత

మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది. ఈ మేరకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలని తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కృష్ణానది ప్రాజెక్టులపై కేంద్రం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీ-సులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేసిన వారంలోగా రిజాయిండర్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించింది. కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది.

3
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
ప్రజల
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
గురువారం 20 -3-2025



## గృహ నిర్మాణాల లబ్ధిదారుల కు అందించే అదనపు సాయాన్ని అందిపుచ్చుకోవాలి

### హౌసింగ్ డి ఈ ఈ కోటిరెడ్డి

కనిగిరి అస్త్రం ప్రతినిధి : గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే అదనపు లబ్ధి చేకూరుస్తుందని వాటిని అందిపుచ్చుకొని సొంతింటి కలను నిజం చేసుకోవాలని హౌసింగ్ డి ఈ ఈ కోటిరెడ్డి అన్నారు. బుధవారం కనిగిరి పట్టణంలోని కాశిరెడ్డి కాలనీ లో గల 7వ సచివాలయంలో లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు 50,వేలు ఎస్టీ లబ్ధిదారులకు 75,వేలు పర్వత ప్రాంత షెడ్యూల్ తెగలకు లక్ష రూపాయలు అదనపు సాయం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్క లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన లబ్ధిదారుల ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ ముసలయ్య, వార్డ్ ఎమినిటీస్ సెక్రటరీ షంషీర్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సచివాలయాల ఉద్యోగులు యూనిఫామ్ తో విధులు నిర్వర్తించాలి

### మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి అస్త్రం ప్రతినిధి : సచివాలయం ఉద్యోగులు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉండి ప్రజలకు సేవలు అందించాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరి పట్టణంలోని ఒకటవ సచివాలయంను అయన ఆకస్మికంగా తనిఖీ చేసి, సంబంధిత రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ప్రజలకు జవాబు దారిగా పని చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకొని క్షేత్రస్థాయిలో పరిష్కరించే దిశగా చూడాలన్నారు. సచివాలయం ఉద్యోగులు ప్రతి రోజు యూనిఫామ్ ధరించి సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. విధి నిర్వహణ పట్ల అశ్రద్ధ వహించిన, ప్రజలు నుంచి ఫిర్యాదులు వచ్చిన చర్యలు తప్పవన్నారు.

## ఆంధ్రప్రదేశ శాసనసభ్యుల క్రీడా పోటీల్లో అపశృతి

### గాయపడిన ఎమ్మెల్యే విజయ్ కుమార్

### ఆసుపత్రికి తరలింపు



విజయవాడ అస్త్రం ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులకు నిర్వహించిన క్రీడ పోటీల్లో అపశృతి చోటుచేసుకుంది ఎమ్మెల్యేకు గాయాలు కాగా ఆసుపత్రికి తరలించారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో శాసనసభ్యులు, శాసనమండలి సభ్యుల కోసం క్రీడా పోటీలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ పోటీలలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొన్న ప్రకాశం జిల్లా సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్ గాయపడ్డారు. క్రికెట్ మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ కింద పడిపోవడంతో ఆయన ముఖానికి గాయాలయ్యాయి. వెంటనే వైద్యులు ప్రాథమిక చికిత్స అందించారు. కుట్లు వేయవలసి ఉండటంతో ఆయనను ఆసుపత్రికి తరలించారు. మూడు రోజులపాటు నిర్వహించనున్న ప్రజాప్రతినిధుల క్రీడా పోటీలను మంగళవారం సాయంత్రం అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రారంభించిన విషయం విధితమే.





## షార్ట్ సర్క్యూట్ తో గాయత్రి కాలేజీ బస్సు దగ్ధం



కందుకూరు అస్త్రం ప్రతినిధి: షార్ట్ సర్క్యూట్ సంభవించే గాయత్రి కాలేజీ బస్సు దగ్ధమైంది. కందుకూరు గాయత్రి కళాశాలకు చెందిన బస్సు చెరువు కొమ్ముపాలెం ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న పదో తరగతి విద్యార్థులను పొన్నలూరు, విప్పగుంట పరీక్షా కేంద్రాల్లో పరీక్ష పరీక్షలు రాసేందుకు తీసుకెళ్లేందుకు ఈ బస్సును ఉపయోగిస్తున్నారు. పరీక్షలు ముగిసిన అనంతరం చెరువుకొమ్ము పాలెం లో విద్యార్థులను దింపిన అనంతరం డ్రైవర్ బస్సును చెరువు కొమ్ముపాలెంలో పార్క్ చేయగా షార్ట్ సర్క్యూట్ జరిగి అకస్మాత్తుగా మంటలు చెలరేగి బస్సు పూర్తిగా దగ్ధమైంది. కాలేజీ యాజమాన్యం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీలు వ్యాపారవేత్తలుగా అభివృద్ధి చెందాలి

### రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శంకర్ రావు





ప్రకాశం అస్త్రం ప్రతినిధి: వెనుకబడిన కులాలకు చెందిన వారు వ్యాపార రంగంలో అభివృద్ధి చెంది వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం పొన్నలూరు మండలం వెల్లటూరు గ్రామంలో జరిగిన వాణిజ్య విభాగ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, కార్యదర్శి ఈర్ల విజయరామరాజు ను ఘనంగా సన్మానించారు. ప్రకాశం జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బలగాని ఆంజనేయులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సోమయాజులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెంది, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక చేయూత అందిస్తూ వ్యాపార రంగంలో రాణించేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం బీసీల అభ్యున్నతికి కృషి చేస్తుందని, ఈ వాణిజ్య విభాగ సదస్సు ద్వారా బీసీ వ్యాపారవేత్తలు పరస్పర అనుభవాలను పంచుకుని అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి హాజరైన బీసీ సంక్షేమ సంఘం నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో బీసీల వ్యాపార అభివృద్ధికి సంబంధించి పలు సూచనలు, సలహాలు అందించారు.



## మాలగూమ్మి కి వంతెన నిర్మాణం చేయాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స

ముంచింగి పుట్టు అస్త్రం ప్రతినిధి: ముంచింగిపుట్టు మండలం లోని బంగారు మెట్ట పంచాయితీ మాలగూమ్మి గ్రామంలోసిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యత్ర నుసిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శిపి అప్పలనర్స ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా ఆయా గ్రామాల ప్రజలతో సిపిఎం మండల నాయకులు కె నర్సయ్య అధ్యకతనఆగ్రామాల్లో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి అప్పలనర్స మాట్లాడుతూ పి వి టి జి లకు పీఎం జన్మన్ గృహలకు 10 లక్షలు ప్రభుత్వం ఇవ్వాలని, బిల్లులు పెండింగ్ ఉన్న లబ్ధిదారులుకు బిల్లులు త్వరగా పెట్టాలని, మాలగూమ్మి గ్రామంలో వంతెన లేక పోవడంతో మాలగూమ్మి,సర్భపుట్, బాధిపుట్,మెట్టబాదిపుట్,కోసంగూడ గ్రామల వారికీ చాలా ఆటంకంగా ఉందని వెంటనే మాలగూమ్మి వంతెనను పీఎం జన్మన్ నుండి వంతెన నిర్మాణం చేయాలని. ఈ గ్రామంలో మంచి నీరు రోడ్డు డ్రైనేజి, అంగన్వాడీ సమస్యలు పరిస్కరించాలని కోరారు. లేని యెడల ప్రజలు తో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమం సిపిఎం జిల్లా నాయకులు వి దాస్ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కె శ్రీను, వి చంద్రయ్య కె కొండయ్య, కె అర్జున్, కె విగ్నేష్ కె బాలన్న ఆర్ దేవన్న, వి చందు పి వరహాలు గ్రామస్తులుపాల్గొన్నారు.

ధన్యవాదములు కె నర్సయ్య సిపిఎం మండల నాయకులు



## త్వరలో రిలయన్స్ బయోగ్యాస్ ప్రారంభం

కనిగిరి అస్త్రం ప్రతినిధి: పెదచెర్లపల్లి మండలంలో త్వరలో బయో గ్యాస్ ప్రాజెక్టు ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసంఎనర్జీ మినిస్టర్ గొట్టిపాటి రవికుమార్తో కలసి రిలయన్స్ సంస్థ ప్రతినిధులుతో ఎమ్మెల్యే డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చర్చించారు. పిసీ పల్లి మండలంలో ప్రారంభమవటం ద్వారా స్థానిక రైతులు, ప్రజలు, వ్యవసాయ కార్యకలాపాలతో పాటు అనేక మందికి ఉద్యోగావకాశాల లబ్ది చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాజెక్ట్ వలన అనేక ప్రయోజనాలు అందుబాటులో రానున్నాయి. ప్రాజెక్టు ప్రారంభం సంబంధించిన అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తి అయ్యాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. త్వరలోనే పిసి పల్లి మండలంలో ఈ ప్రాజెక్టు ప్రారంభం అవుతుందని, దీని ద్వారా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు కూడా మేలు జరుగుతుందని మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యేలు హామీ ఇచ్చారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం 20 -3-2025



## ప్రజల సమస్యలు పరిపరిష్కరించాలి

కే. కోటపాడు,అస్త్రం ప్రతినిధి: సిపిఎం పార్టీ ,ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారమునకు ప్రజలను చైతన్య పరిచి విధంగా ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తుందని సిపిఎం నేత యర్ర దేముడు తెలిపారు. యాత్రలో గుర్తించిన సమస్యలను సచివాలయ స్థాయిలో మండల స్థాయిలో అధికారుల దృష్టికి తీసుకుపోవడానికి, చంద్రయ్యపేట, సూది వలస, పాతవలస, మర్రి వలస, శృంగవరం గోట్లాం గ్రామాల్లో పర్యటించిన సిపిఎం బృందం చంద్రయ్య పేట సూది వలస సచివాలయాలలో పంచాయతీ కార్యదర్శులకు సమస్యను వివరించారు. మేరక ప్రాంతాల్లో ఉన్న జీడీకి ఒక కేజీకి 200 రూపాయలు చెప్పనా ఆర్ఎస్కేల్ ద్వారా కొనుగోలు చేయాలని వినతి పత్రాలు అందించారు.ఈ సందర్భంగాసిపిఎం పార్టీ జిల్లా నాయకులు గండి నాయన బాబు మాట్లాడుతూ జీడిపి క్కలను కేజీ 200 చొప్పున ఆర్ఎస్కేల్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు,చెరుకు బకాయి లో ఉన్న రైతులు చెల్లించవలసిన పేమెంట్లు 35 కోట్లు వెంటనే విడుదల చేయాలని, ఫ్యాక్టరీ తక్షణ మరమత్తులకు 28 కోట్లు కేటాయించాలని, ఫ్యాక్టరీ ఆధునీకరణకు 350 కోట్లు కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, ఈ ప్రాంత అభివృద్ధికి పాటు పడతామని శాసనసభ ఎన్నికైన మాడుగుల చోడవరం గోవాడ సుగర్ ఫ్యాక్టరీ శాసనసభలో ప్రస్తావించి నిధులు రాబట్టుకోవడానికి ఏ ప్రయత్నం చేయలేదు, ఎన్నికుల ముందు హామీ ఇచ్చి ఫ్యాక్టరీ ఆధునికరణ కోసం కూటమి ప్రభుత్వం పాటు పడతామని హామీ ఇచ్చి ఓట్లు వేయించుకుని గెలిపించుకున్నారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ప్రధాని మోడీ వద్దకు వెళ్లి 200 కోట్లు రూపాయలు ఫ్యాక్టరీ ఆధునికరణకు తీసుకువస్తానని మాయమాటలు చెప్పి మోసగించారు ఈ ప్రాంత రైతాంగంగురించి ఇచ్చిన హామీని అమలు చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రయ్యపేట పంచాయతీలు గ్రామపంచాయతీ కార్మికులు ఒకరు జీతం ఇద్దరికీ 3000 రూపాయలు చొప్పున పంచడం జరుగుతుందని, ఇది చాలా దుర్మార్గమైన చర్యని మండల యు ఓ ఆర్ డి దృష్టికి ఈనెల 24న మండల పంచాయతీ కార్మికులందరూ ఎమ్మార్వో కార్యాలయానికి రావాలని పిలుపునిచ్చారు, రాష్ట్రంలో జీడి కార్పొరేషన్ ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని, జీడిపంట విస్తరణ అభివృద్ధికి గతంలో ఇచ్చిన రాయితీలు పునరుద్ధించాలని, జీడి పరిశోధనా కేంద్రాలు ప్రాంతాలు వారిగా ఏర్పాటు చేసి నాణ్యమైన మొక్కలు విత్తనాలు సరఫరా చేయాలి, ఉపాదా మీ పథకం ద్వారా ఎక్కడ మనకు జీడి తోట అభివృద్ధికి ?90,000 చెప్పిన జీడిపంట స్కేల ఫైనాన్స్ కింద బ్యాంకు పంట రుణాలు అందించాలి, జీడి సాగు ప్రాంతంలో జీడి పండ్ల ప్రోసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలి. జీడిపప్పులు ఆరబెట్టుకొనుటకు రైతులకు ఉచితంగా తార్బన్ పంపిణీ చేయాలి. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు యెర్ర దేవుడు, వనము సూర్యనారాయణ జీడి రైతులు, సబ్బవరపు దేవుడు, అప్పారావు సన్యాసినాయుడు పాల్గొన్నారు.

## సత్యసాయి ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు మజ్జిగ పంపిణీ



కే. కోటపాడు, అస్త్రం ప్రతినిధి : పదవ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులకు శ్రీ సత్య సాయి సేవా సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కింతాడ కోటపాడు మండలం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10 వ. పరీక్షలకు హాజరైన పిల్లలు 160 మంది, ఉపాధ్యాయులు, పోలీస్ శాఖ, ఆరోగ్య శాఖ మొత్తం 200 మందికి మజ్జిగ సేవ అవకాశం ఇచ్చిన స్వామివారికి అనంత కోటి ప్రణామములు తెలియజేసుకుంటున్నామనీ సేవా సంఘం సభ్యులు తెలిపారు.శ్రీ సత్యసాయి భజన మండలి, కూండ్రపు వానిపాలెం వారు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని కె. సంతపాలెం బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ చల్ల సింహాద్రినాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి అప్పలనాయుడు, జిల్లా సేవా సహ సమన్వయ కర్త కన్నూరు అప్పలనాయుడు, కింతాడ కోటపాడు సమితి కన్వీనర్ బండారు నారాయణపాత్రుడు, రాగి జావ జిల్లా సమన్వయకర్త సత్యం కసిరెడ్డి,యువత సభ్యులు చందు, సాయి, చంద్రహాస్ పాల్గొన్నారు.

### భూ ఆక్రమణాలను ప్రోత్సహిస్తున్నది

# రెవెన్యూ అధికారులే.!???

## రెవెన్యు సదస్సులో వచ్చిన ఆర్జీలు బుట్టదాఖలు చేసిన సిబ్బంది!!!?

## ఆక్రమణాల గుర్తింపు సర్వేకై ప్రత్యేక కమిటీ నియమించాలి.!!!

### ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్.





హుకుంపేట అస్త్రం ప్రతినిధి : అల్లూరి జిల్లా హుకుంపేట మండలం మార్చి 18 మండల కేంద్రంలో అక్రమ దారులతో రెవెన్యు అధికారులు లోపాయికార ఒప్పందం కుదుర్చుకుని భూ ఆక్రమణలను అధికారులే ప్రోత్సహిస్తున్నారనీ, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉప అధ్యక్షులు టి క్రిష్ణరావు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో భు ఆక్రమణలు,అక్రమ నిర్మాణాలపై ప్రజలు మరియు గిరిజన సంఘం అందజేసిన ఫిర్యాదులను బుట్టదాఖలు చేసి, అక్రమార్కుల నుండి పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం జనవరి నెలలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రెవెన్యు సదస్సులో,మండలంలో జరుగుతున్న ఆక్రమణాలపైన,అక్రమ నిర్మాణాలపైనా ఆదివాసీ గిరిజన సంఘం అందజేసిన ఫిర్యాదులపై,నేటికీ అధికారులు స్పందించకపోవడమే అందుకు నిదర్శనం అన్నారు. భూ యజమానులకు,పట్టదారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, ఆన్లైన్లో వారి యొక్క వివరాలు సెర్చ్(పరిశీలించడం)చేయడం వాస్తవంగా చట్ట రీత్యా నేరం. ఐనప్పటికీ వారికి తెలియకుండా వారియొక్క సర్వే నెంబర్లను,పాసు పుస్తకాల ఖాతా నెంబర్లను, మార్చివేస్తున్నారు, తద్వారా క్రయ విక్రయాలకు ప్రోత్సహిస్తూ సొమ్ముచేసుకొంటున్నారు.

**ఇదేమని అధికారులకు ప్రశ్నిస్తే!**

మన చేతుల్లో పనేకదా మళ్ళీ మార్చెద్దాం అంటూ సమాధానం ఇస్తు బ్లాక్ మేల్ చేస్తున్నారాన్నారు.సాగర సత్యవతికి చెందిన భూ సర్వే నెంబర్ తొలగించి వారికి తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని వారు గుర్తు చేశారు.మంగళవారం కలక్టరేట్ నుండి కలెక్టర్ విడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ మండలల్లో అభ్యంతరకరమైన, పోరంబోకు భూములను ఆక్రమించిన వారికి నోటీసులు ఇవ్వాలనీ, భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత రెవెన్యు అధికారులదే అనడం, హుకుంపేట రెవెన్యు అధికారులకు మాత్రం మరింత లంచాల పంట పండినట్టే అన్నారు. చిత్తశుద్ధితో అక్రమ నిర్మాణాలను, ప్రభుత్వభూముల ఆక్రమణాలను రక్షించాలనే ఉద్దేశమే ఉంటే,ప్రత్యేకంగా ఒక జిల్లాస్థాయి కమిటీని నియమించి సర్వేలు చేపట్టలన్నారు.

## చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైసిపి హయంలో అభివృద్ధి

### మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు

### గవరవరం- ఏ. కోడూరు రోడ్డు పరిశీలన



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మాడుగుల నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో మైదాన, గిరిజన అవాస ప్రాంతాలకు సైతం రోడ్డు సౌకర్యం కల్పిన ఘనత తమకే దక్కుతుందని మాజీ డిప్యూటీ సిఎం, వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాలనాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు గవరవరం నుంచి ఏ.కోడూరు వరకు నిర్మించిన తారురోడ్డును ఆయన బుధవారం పరిశీలించారు. గవరవరం-ఏ.కోడూరు రోడ్డుకు రూ. 2 కోట్లు, ఘాట్ రోడ్డు-కింతలి రోడ్డుకు రూ. 9 కోట్లు నిధులను సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి ఒకే ప్రొసీడింగ్లో మంజూరు చేయించానన్నారు.అప్పట్లో వర్షాకాలం, ఆ తర్వాత ఎన్నికల రావడంతో ప్రభుత్వం మారిందన్నారు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత కూటమి ప్రభుత్వం తాము మంజూరు చేసిన నిధులతో పనులు చేపడుతుందని, అయితే ఈ నిధులు కొత్తగా మంజూరు చేసినట్లు చెప్పుకోవడం సరికాదని హితవు పలికారు. గవరవరం-కాశీపురం రోడ్డు విస్తర్ణకు సైతం వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే రూ. 20 కోట్లు నిధులు మంజూరు చేసి 90 శాతం మేర కల్వర్టు పనులు సైతం పూర్తి చేశామన్నారు. మిగిలిన పనులను కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. చింతలపూడి పంచాయితీ శివారు దట్టమైన అటవీ ప్రాంతంలో కొండలు, గెడ్డలుమధ్య ఉన్న బోడిగరువు, నేరెళ్లపూడి గిరి గ్రామాలకు స్వాతంత్ర్యం వచ్చాక ఏ రాజకీయ నాయుకుడు వెళ్లలేదన్నారు. డిప్యూటీ సిఎం హోదాలో సుమారు 5 కిలోమీటర్ల మేక కాలినడకన చేరుకొని వారి కష్టాలను స్వయంగా చూశానన్నారు. కాలినడకన వచ్చిన తాను గ్రామానికి రోడ్డు నిర్మించి మరలా వస్తానని చెప్పి, ఇచ్చినమాట ప్రకారం 25 అడుగుల వెడల్పున మట్టి రోడ్డు, కల్వర్టులు పూర్తిచేసి కారులో వెళ్లానని గుర్తు చేశారు. ఈ రోడ్డును రెండు వర్కులుగా విభజించి మట్టి రోడ్డుతో పాటు తారు రోడ్డు నిర్మాణానికి సైతం రూ.3.50 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు మాజీ డిప్యూటీ సిఎం బూడి స్పష్టం చేశారు. ఆతర్వాత ఎన్నికలు రావడం, కూటమి ప్రభుత్వం

అధికారంలోకి రావడంతో వారు పనులు చేపట్టడం శుభ పరిణామమేనని, అయితే ఆ నిధులు కొత్తగా మంజూరు చేసినట్లు 'ప్రచారం చేసుకొని శంఖు స్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ వర్కులకు సంభందించిన ప్రొసీడింగ్ సైతం తమ వద్ద ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలోనే తాను ఓటమి చెందిన మంత్రి హోదాలో చేసిన అభివృద్దిని చూస్తే సంతోషం కల్గుతుందన్నారు. ఈయన వెంట ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, స్థానిక సర్పంచ్ రొంగలి వెంకటరావు, ఏ. కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ ఉన్నారు.

## రెండవ రోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

### ఇరువురు ఆబ్సెంట్

### పరీక్షా కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాస్

చీడికాడ అస్త్రం ప్రతినిధి : మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు రెండవరోజు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని తొమ్మిది ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వీలుగా చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మంచాల ఆదర్శ పాఠశాల, కోనాం బాలయోగి గురుకుల బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. చీడికాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోనీ పరీక్షా కేంద్రంలో 167 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 166 మంది హాజరయ్యారు, అయితే ఓ విద్యార్థి మృతి చెందడంతో పరీక్షలకు హాజరు కాలేకపోయారని డిపార్ట్మెంటల్ అధికారి పరదేశి తెలిపారు. మంచాల ఆదర్శ పాఠశాలలో 186 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 186 మంది హాజరయ్యారని పరీక్షల నిర్వహణ అధికారిని సిహెచ్ వెంకటలక్ష్మి తెలిపారు. కోనాం బాలయోగి గురుకుల బాలికల ఉన్నత పాఠశాలలో 120 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 119 మంది పరీక్షలకు హాజరయ్యారని రెగ్యులర్ విద్యార్థి ఒకరు ఆబ్సెంట్ అయ్యారని, కోనాం గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమోన్నత చెందిన విద్యార్థి పరీక్షల ఎన్రోల్మెంట్ ఆయన అనంతరం టిసి తీసుకుని వెళ్లిపోవడంతో రెగ్యులర్ గా ఆబ్సెంట్ అవుతున్నారన్నారనీ పరీక్షా కేంద్రం నిర్వహణ అధికారి గోవిందరావు తెలిపారు. రెండవ రోజు జరుగుతున్న పరీక్షలను రాష్ట్ర పరిశీలకులు శ్రీనివాస్ అకస్మితంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణను చూసే సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదేవిధంగా ఇదేవిధంగా కొనసాగాలని కొనసాగాలని ఎటువంటి మాస్ కాపీలకు తావివ్వరాదని పరీక్ష కేంద్రాల నిర్వహణ అధికారులకు ఆదేశించారు. మండలంలోని తొమ్మిది పాఠశాలలకు చెందిన 470 మంది విద్యార్థులు, ప్రైవేట్ విద్యార్థులు 17 మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ప్రైవేట్ విద్యార్థులు తామ తప్పిన సబ్జెక్టుల వారీగా జరుగుతున్న పరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ పోలీస్ సిబ్బందిని స్థానిక ఎస్సై బి సతీష్ నియమించారు. రెండవరోజు ఎటువంటి ఘటనలు జరగకుండా ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయి.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
5
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం 20 -3-2025



## నష్టపోయిన మొక్కజొన్న రైతులకు నష్టపరహారం ఇప్పించండి...

పాచిపెంట అస్త్రం ప్రతినిధి : పాచిపెంట మండలం లోగల సింజెంట్ **902, 09** కంపెనీ సీడ్ మొక్క జొన్న పంట వేసిన రైతులు సరైన దిగుబడి లేక రైతులు నష్టపోయారని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కి **2025** మార్చి **10**న సుమారు పది ఎకరాలు మొక్కజొన్న వేసి నష్టపోయిన గిరిజన రైతు జలుమూరు మణికుమార్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు పాచిపెంట మండల వ్యవసాయ అధికారి విచారణ నిమిత్తం సింజెంట్ కంపెనీ వారు, రైతులతో వ్యవసాయ పొలాల్లో పరిశీలించి విచారణ చేపట్టారు. పోయిన పంటను తనిఖీ చేశారు. మొక్కజొన్న సింజెంట్ **902, 09** కంపెనీ సీడ్ వేసిన రైతులకు, సిజెంట్ కంపెనీవారు నష్ట పరిహారం ఇచ్చేలా కంపెనీ వారు తగు చర్యలు తీసుకునేలా చూడాలని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీ చేపట్టడం జరిగిందని జరిగిన వాస్తవ వివరాలను నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్ కి సమర్పించడం జరుగుతుందని పాచిపెంట మండల వ్యవసాయ అధికారి కే. తిరుపతిరావు తెలిపారు. పాచిపెంట మండలంలో మొక్కజొన్న పంటలు వేసి చాలామంది రైతులు నష్టపోయారని. నష్టపోయిన రైతులందరికీ సింజెంట్ కంపెనీవారు నష్టపరిహారం ఇవ్వాలని లేని ఎడల న్యాయ స్థానాన్ని ఆశ్రయిస్తామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి జలుమూరు మణికుమార్, మంచాల ఈశ్వరరావు, అధ్యక్షులు, మన్యం గిరిజన సేవా సంఘం సభ్యులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

## కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి

**చోడవరం కార్మిక సంక్షేమ శాఖ అధికారి పి. సూర్య నారాయణ**



చోడవరం అస్త్రం ప్రతినిధి : పబ్లిక్ , ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు చట్ట ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని చోడవరం కార్మిక సంక్షేమ శాఖ అధికారి పి. సూర్యనారాయణ తెలిపారు. చోడవరం, కె కోటపాడు, సబ్బవరం, మాడుగుల, బుచ్చయ్యపేట, చీడికాడ, దేవరాపల్లి, రావికమతం మండల పరిధిలోని గ్రామాలు పట్టణాల్లో వస్త్ర దుఖాణాలు, ఎలక్ట్రికల్ షాపులు. సెల్ఫోన్ షాపులు. హెూటల్స్, సినిమా హాళ్లు, పబ్లిక్ %డ% ప్రైవేట్ ఆసుపత్రులు తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఆయా సంస్థల యాజమాన్యాలు కనీస వేతనాలు చెల్లించాలని లేకుంటే చట్ట ప్రకారం ఆయా సంస్థల యాజమాన్యం పై చర్యలు తీసుకుంటామన్నారు. కార్మికులు చే రోజుకు **8** గంటలు మాత్రమే పని చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకు హెల్పర్లకు రూ.**11,799**లు, సేల్స్ మేన్, టైలర్లకు రూ.**12,731**లు, పంపు బాయ్ కి రూ. **12,255**లు, హెూటలు లో సప్లయర్కు రూ.**12, 975** లు, క్లీనర్ కు రూ.**12,150**లు, సినిమా హాలు ఆపరేటర్ కు రూ. **14,220**, బుకింగ్ క్లర్క్ కు రూ.**12, 885**, గేట్ మ్యాన్ కు రూ.**12646**లు జీతాలు ఇవ్వాలని తెలియజేశారు. నెలవారి వేతనాలు తక్కువగా చెల్లించే యాజమాన్యాల వివరాలు తెలియజేయాలన్నారు. కార్మిక శాఖ అధికారి ఫోన్ నెంబర్ **94925 55018** కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సచివాలయం స్పందనలో 180 దరఖాస్తులు

ముంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి: లక్ష్మీపురం సచివాలయంలో సర్పంచ్ కొర్రా త్రినాథ్ ఆధ్వర్యంలో జరిగిన స్పందన (గ్రీవెన్స్ )కార్యక్రమంలో **180** కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారు,ఇది త్వరగా ఆన్లైన్ చేసి ఈ సమస్య పరిష్కారం చేయాలని డిజిటల్ అసిస్టెంట్, విఆర్ఓ కి సర్పంచ్ ఆదేశించారు,ఏ మాత్రం ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని కోరారు, ఇదే మాదిరిగా ప్రతి బుధవారం స్పందన కార్యక్రమం జరుగుతుందని దీన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ వి.సాదురామ్,వార్డు,పిసా సభ్యులుజి.కములైచోన్, వి.నీలకంఠం,కె.పోద్నో,కె.నాగరాజు,మాజీ ఉప సర్పంచ్ అల్లంగి.గురుమూర్తి పాల్గొన్నారు.



# బయ్యవరం మర్డర్ కేసులో వీడిన మిస్టరీ

### హత్యకు గురైన మహిళ హిజ్రాగా గుర్తింపు

### నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ హిజ్రాల ఆందోళన

### దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి సీఎం చంద్రబాబు







అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో : మంగళవారం జరిగిన బయ్యవరం మర్డర్ కేసులో మృతురాలు హిజ్రాగా పోలీసులు గుర్తించారు. ఒక చెయ్యి నడుము భాగం దుప్పట్లో చుట్టి బయ్యవరం బ్రిడ్జి కింద పడేసిన సంగతి విధితమే. మిగిలిన భాగం తల ఒక చెయ్యి అనకాపల్లి వై జంక్షన్ దగ్గర పోలీసులు గుర్తించారు. దీంతో హత్యకు గురికాబడిన మహిళ హిజ్రాగా నిర్ధారించారు.అనకాపల్లి గవరపాలెం బోయవీధికి చెందిన దీపు ఎంబీఏ చేసి **3** ఏళ్ల క్రితం ట్రాన్సజెండర్ కమ్యూనిటీలో నిర్వానం అయ్యారు. థర్డ్ జెండర్ దీపు **(30)** బన్నీ**(26)** మూడేళ్లుగా సహజీవనం చేస్తున్నట్లు తెలిసింది. అయితే దీపు హత్యకు బన్నీ కారణమా లేక ఎవరైనా హత్య చేశారా అన్నది పోలీసుల విచారణలో తెలియాల్సి కాగా దీపు మృతిపై హిజ్రా లు ఆందోళన బాట చేపట్టారు. యువకుడి ఫ్లెక్సీ ఫోటో పట్టుకొని వీడే హత్య చేశాడంటూ ట్రాన్స్ జెండర్ల నిరసన బాట చేపట్టారు. దీపు అనే ట్రాన్స్ జెండర్ను ఓ యువకుడు హత్య చేశాడంటూ ట్రాన్స్ జెండర్లు ఆరోపిస్తున్నారు. హంతకుడిగా భావిస్తున్న యువకుడి ఫొటో గల ఫ్లెక్సీని చెప్పులతో కొడుతూ అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందుకు వచ్చి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. అనకాపల్లి గవరపాలెం బోయవీధికి చెందిన దీపుతో ఆ యవకుడు మూడేళ్ల నుంచి సహజీవనం చేస్తున్నట్లు తెలిసింది.ట్రాన్స్ జెండర్ హత్య పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు స్పందించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశాలు జారీ చేశారు.అనకాపల్లి లో జరిగిన ట్రాన్స్ జెండర్ హత్య సంఘటనపై అనకాపల్లి జిల్లా ఎస్పీని ఫోనులో పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీసులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. త్వరగా దర్యాప్తు పూర్తి చేయాలన్నారు. బయ్య వరం కల్వర్టు వద్ద దుప్పటిలో చుట్టిన మృతదేహం కనిపించగా, పోలీసులు విచారణ చేపట్టారు. దీపు అనే ట్రాన్స్జెండర్ను చంపి శరీరాన్ని ముక్కలు చేసినట్లు గుర్తించి, నిందితులను అరెస్ట్ చేశారు. దీపు కొంతకాలంగా ఓ వ్యక్తితో సహజీవనం చేస్తున్నట్లు సమాచారం పై ఆదిశలో విచారణ చేపడుతున్నారు.



## పరీక్షా కేంద్రాలను ఆకస్మికతనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి

ముంచంగి పుట్టు అస్త్రం ప్రతినిధి : మండలంలోని జోలాపుట్టు జడ్పీ హైస్కూల్ ముంచింగిపుట్టు బాలురు **1**, బాలికలు **1**,లో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలకు బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ రావు ఆకస్మికతనికి చేశారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రతి పరీక్ష కేంద్రంలో ప్రత్యేక అధికారిని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేర నియమించి , ఏ విధమైన అవకతవకాలు జరగకుండా పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. జోలపుట్టు పరీక్ష కేంద్రంలో ఇద్దరు విద్యార్థులు గైరాజరైనట్లు ఆయన వెల్లడించారు. పరీక్ష కేంద్రంలో చూసి కాపీ కు ఇన్వెజిరేటర్లు ప్రోత్సహిస్తున్నారని పుకార్లు పట్ల ఆయన స్పందించారు. పరీక్ష కేంద్రంలో అన్ని గదుల్లో సీసీ కెమెరాలు అమర్చబడి, పోలీసు బందోబస్తు పరీక్ష ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగుతుందన్నారు. అనంతరం ఫ్లైయింగ్ స్క్వాడ్ నాగభూషణ్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేపట్టారు. ఎటువంటి చూసి రాతలకు తావు లేకుండా పటిష్టమైన పోలీస్ బందో బస్తీతో పరీక్ష కేంద్రాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.జోలపుట్టు పరీక్ష కేంద్రంలో తెలుగు పేపరు మొదటి రోజే చూసి కాపీ జరిగిందని బయట పుకార్లు వినిపిస్తున్నప్పటికీ ఉన్నత స్థాయి అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వాసిస్తూ వెళ్లిపోవడం పట్ల ఆంతర్యం ఏమిటో అర్థం కావటం లేదని బయట వ్యక్తులు విమర్శిస్తున్నారు. పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో చూసి కాపీ కి ప్రోత్సహించకుండా ఇన్వేజ్ లెటర్లు, సంబంధిత అధికారులు చర్యలు తీసుకోని, మెరుగైన విద్యను అందించే విధంగా కృషి చేయాలని బయట వ్యక్తులు కోరుకుంటున్నారు. కార్యక్రమంలో మండల ఎంఈఓ కే కృష్ణమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజనుల ర్యాలీ..



కొయ్యూరు అస్త్రం ప్రతినిధి: కొయ్యూరు మండలంలోని బూదరాళ్ల పంచాయతీ పరిధిలోని మారుమూల గ్రామమైన గరిమండ లో మంగళవారం జరిగిన వారపు సంతలో బుధవారం మావోయిస్టులకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. వారపు సంతకు వచ్చిన పలు గ్రామాల గిరిజనులు మావోయిస్టులకు వ్యతిరేకంగా స్వచ్ఛందంగా ర్యాలీ నిర్వహించారు. మావోయిస్టు వారోత్సవాలు వద్దు, గిరిజనుల అభివృద్ధే ముద్దు అంటూ నినాదాలు చేశారు. మావోయిస్టులారా ఎవరి కోసం ఈ వారోత్సవాలు, ఎందుకు కట్టాలి స్థూపాలు అంటూ ర్యాలీ నిర్వహించారు.



## త్రాగునీటి సమస్యలు సృష్టించిన జల్ జీవన్ మిషన్ పథకం.

పాచిపెంట అస్త్రం ప్రతినిధి : ప్రతి ఒక్కరికి తాగునీరు అందించే బృహత్ర పథకం జల్జీవన్ మిషన్. అయితే ఆ పథకమే తాగునీటి సమస్య సృష్టిస్తే ప్రజలు ఏ విధంగా ఇబ్బందులు పడతారు ఇట్టే అర్థమవుతుంది. పాచిపెంట మండలంలో గల కేసలి పంచాయతీ పరిధిలో కుమ్మరి వలస, కుంతా%శీ% బడే వలస, మెట్ట గుడ్డి, ఊబి గుడ్డి మరియు కోటికి పెంట గ్రామపంచాయతీ పరిధిలోగల కోడికాలవలస గిరిజన గ్రామాలకు గత నెల రోజుల నుంచి త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉంది. ఈ గిరిజన గ్రామాలకు జల జీవన మిషన్ పథకం ద్వారా పైప్ లైన్ లీక్ అవ్వడంతో త్రాగునీటి సమస్య నెలకొంది. ఈ విషయం పైన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కి **2025** మార్చి **17**న మెట్ట గుడ్డి యూత్ లీడర్ వీర నవీన్ మన్యం గిరిజన సేవా సంఘం అధ్యక్షులు ఎం.ఈశ్వరరావు ఫిర్యాదు చేసిన ఇంతవరకు అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ గిరిజన గ్రామస్తులు త్రాగునీటి కోసం సుమారు రెండు కిలోమీటర్లు నడిచి బిందెలతో నీరు తెచ్చుకోవలసిన పరిస్థితి ఉంది. కోడి కాలవలస గ్రామమునకు జల జీవన మిషన్ పైప్లైన్ బిగించి పూర్తిగా త్రాగు నీరు లేకుండా ఇబ్బందులకు గురిచేసి గుత్తేదారుడుపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ మహిళలు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ నాలుగు గిరిజన గ్రామాలకు మంచినీరు సమస్య పరిష్కరించాలని అధికారులను కోరుతున్నారు.



6
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం 20 -3-2025



## ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ వార్షికోత్సవం

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని ముషిడిపల్లి వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన ఆలయ ప్రథమ వార్షికోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. అర్చకులు సూర్య కుమార్ శర్మ బృందం మంత్రోచ్చరణల మధ్య అమ్మవారికి పంచామృతాభిషేకం జరిగింది. వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన భక్తులు 108 కలశాలతో అమ్మవారికి జలాభిషేకం చేశారు. హోమంతో పాటు అష్టోత్తర సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. చోడవరం నుంచి వచ్చిన మహిళల కోలాటం, భజన కార్యక్రమం జరిగింది. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి జరిగిన అన్నసమారాధనలో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు పెదనందిపల్లి వాసవి క్లబ్, వాసవి కన్యకా పరమేశ్వరి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ స్థలదాత రాయవరపు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారస్తులకు గొడుగులు పంపిణీ



కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : కుటుంబ పోషణకై ఎండను సైతం లెక్కచేయకుండా రోడ్ల పక్కన వ్యాపారాలు నిర్వహించే చిరు వ్యాపారస్తులకు అండగా నిలుస్తూ గొడుగులను పంపిణీ చేయడం జరిగిందని స్వర్ణాంధ్ర సేవా సంస్థ నిర్వాహకులు గుబ్బల రాంబాబు తెలిపారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ రాజమండ్రి వారి ఆధ్వర్యంలో బుధవారం కొవ్వూరు పట్టణంలోని కాలేజ్ సెంటర్ వద్ద కొబ్బరి బొండాలు పూల వ్యాపారాలు ఫ్రూట్స్ వ్యాపారాలు నిర్వహించే చిరు వ్యాపారస్తులకు వ్యాపార గొడుగులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా గుబ్బల రాంబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వర్ణాంధ్ర సేవా సంస్థ ద్వారా చిరు వ్యాపారాలు నిర్వహించే వ్యాపారస్తులకు గొడుగులను పంపిణీ చేయడంతో పాటు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. వేసవికాలంలో కుటుంబ పోషణకై ఎండను సైతం లెక్కచేయకుండా చిరు వ్యాపారం నిర్వహిస్తూ ఉన్న వ్యాపారులకు కనీస సహాయం అందించాలని లక్ష్యంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు లైన్స్ క్లబ్ అధ్యక్షులు మద్దిపాటి సత్యనారాయణ, పాలంకి రాంబాబు, వి సతీష్,, చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు

## అగ్నికి ఆహుతి అవుతున్న జీడీ రైతుల ఆశలు



కొయ్యూరు అస్త్రం ప్రతినిధి : ఎంతో ఆశతో సాగు చేసిన జీడి తోటలు ఆదాయం కల్పిస్తాయని భావిస్తే వేసవి కాలంలో జీడి రైతుల ఆశలు బూడిదవుతున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ని కొయ్యూరు మండలంలో మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంటన్నర ప్రాంతంలో యు.చీడిపాలెం గ్రామంలో పల్లాల. అబ్బాయిరెడ్డి మాజీ సర్పంచ్ మూడున్నర ఎకరాలు, పల్లాల పద్మ ఎకరంన్నర, పల్లాల లక్ష్మమ్మ అర ఎకరం, పల్లాల. శ్రీనివాసరెడ్డి అర ఎకరం, పల్లాల వీరపరెడ్డి అరెకరం మంటల్లో కాలి పోయాయి వర్షాకాలం ఎరువులు వేసి డిసెంబర్ నెల నుండి క్రిమిసంహారక మందులు, తెగులు మందులు, పూత మందులు కొట్టుకొని, వేరే పంటల్లో షావుకారులకు మిగిలిన అప్పులు ఈ పంట కోసం చేసిన అప్పులు కుటుంబ అవసరాల కోసం చేసుకొన్నఅప్పులు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తూ సంవత్సరానికి ఒకసారిఎకరానికి 50 నుండి 60 వేల వరకు పంట చేతికి వచ్చే సమయంలోఈ విధంగా జీడి మామిడి తోట కాలిపోవడంతో తీవ్ర నష్టం జరిగినది. కాబట్టి ఏదో విధంగా ఈ నష్టాన్ని కొంతవరకైనా పూరిస్తారని అధికారులను రైతులు కోరుతున్నారు.

# జాకారవలస గ్రామంలో మూలకి చేరిన చేతి బోర్లు

### పట్టించుకొని ఆర్డబ్ల్యూ ఎస్ సిబ్బంది



హుకుంపేట అస్త్రం ప్రతినిధి : హుకుంపేట మండలం లోని మఠం పంచాయతీ జాకార వలస గ్రామం లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన చేతి బోర్లు మూలకి చేరాయని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు తెలిపారు,జల్ జీవన్ మిషన్ పథకం ధ్వారా వస్తున్న ట్యాంక్ నీరు పుస్కలంగా లేనందున, రెండు రోజులకు ఒక సారి గ్రామస్తులు త్రాగు నీరు పట్టుకుని వినియోగిస్తున్నారని అన్నారు,గ్రామం లో 75 గిరిజన కుటుంబాలు జీవిస్తున్నాయనీ పేర్కొన్నారు, చేతి బోర్లు రిపేరు కు వచ్చి ఏడాది గడుస్తున్నా ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది లో చలనం లేక చేతి బోర్లు జాకారవలస గ్రామం లో అలంకరణ ప్రాయంగా నిలిచిందన్నారు, పలు మార్లు పంచాయతీ అధికారుల చేత హుకుంపేట ఏంపీడిఓ కార్యాలయం లోనీ సిబ్బంది కి సమాచారం అందించిన బోర్లు రీపేరు చెయ్యటం లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు, కాగా ఇటీవల ఆర్డబ్ల్యూఎస్ అధికారులు జిల్లా లో నీటి ఎద్దడి లేదని, అవసరం అయినా చోట మరమ్మత్తులు చేశామని జిల్లా ఉన్నత అధికారులకు తప్పుడు సమాచారం అందించిన ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు ఒక సారి గిరిజన గ్రామాల్లో పర్యటించి వాస్తవ విషయాలను తెలుసు కోవాలని సూచించారు,వేసవి కాలం ప్రారంభ మైనందున 80% శాతం గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్య లు వుంటాయనీ కావున సంబంధిత శాఖ ఉన్నత అధికారులు వారి సిబ్బంది గ్రామాల్లో పర్యటించి గిరిజన



ప్రజల త్రాగు నీటి సమస్యలు పరిష్కరించాలని కోరారు, మఠం పంచాయతీ జాకారవలస గ్రామం లో వున్నా చేతి బోర్లు ను తక్షణమే మరమత్తులు చేసి ప్రజలకు త్రాగు నీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ఆదుకోవడంలో వైఫల్యం చెందిన కూటమి ప్రభుత్వం

### మాజీ డిప్యూటీ సీఎం, వైసిపి జిల్లా అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : గోవాడ సుగర్ ఫ్యాక్టరీని, చెరకు రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని మాజీ డిప్యూటీ సిఎం, వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాలనాయుడు విమర్శించారు. ఈ మేరకు మేడిచెర్ల రెవెన్యూ పరిధిలో చెరకు పంటకురైతు నిప్పు పెట్టిన పొలాన్ని బుధవారం ఆయన స్థానిక నాయుకులతో కలిసి పరిశీలించారు. కొత్తపెంట గ్రామానికి చెందిన బాధిత రైతురొంగలి వెంకటరావును ఆయన పరామర్శించి, అతడి కష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో ఫ్యాక్టరీ ఎప్పుడు ఆగిపోతుందో తెలియని పరిస్థితికి దిగజార్చారని విమర్శించారు. ఫ్యాక్టరీపై ఆధారపడిచెరకు సాగు చేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు.జిల్లాకు కొత్త పరిశ్రమలు తెస్తామంటూ ప్రచారం చేస్తున్న కూటమి నేతలు, ముందు సహకార రంగంలో ఉన్న గోవాడ సుగర్ ఫ్యాక్టరీని కాపాడాలని ఎద్దేవా చేశారు. నవంబర్ నెలాఖరులో ప్రారంభించాల్సిన ఫ్యాక్టరీ క్రషింగ్ను సంక్రాంతి దాటాక ఆలస్యంగా ప్రారంభించడం మీనిర్లక్ష్యం కాదా అని ప్రశ్నించారు. అసలే ఆలస్యం తరుచూ అంతరాయంతో రోజుల తరబడి కాటా, ఫ్యాక్టరీ వద్ద చెరుకు నిలిచిపోయి ఎండిపోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే యాజమాన్యం, ప్రభుత్వం తీరుపై ఆగ్రహించిన రైతులు ఇటీవల ఫ్యాక్టరీ వద్ద స్వచ్ఛందంగా ప్రత్యక్ష ఆందోళన చేశారన్నారు. తాజాగా ప్రభుత్వ తీరు పట్ల కలత చెందిన కొత్తపెంట రైతు తన చెరకు పంటకు తానే నిప్పు పెట్టుకున్న ఘటననతోనైనా కూటమికి కనువిప్పు కలగాలని ఆకాంక్షించారు. విఫరీతంగా పెరిగిన ఎరువులు, పురుగుల మందుల ధరలకు అనుగుణంగా గిట్టుబాటు ధర పెంచక పోగా, గత ఏడాది పేమెంట్లు చెల్లించక పోతే రైతులు ఎలా బ్రతుకుతారని నిలదీశారు. మోసపూరితహామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. చంద్రబాబు ఎప్పుడు గద్దెనెక్కిన అన్నదాతలకు అగచాట్లేనని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చి సుమారు పది నెలలు కావస్తున్నా అన్నదాత సుఖీభవ పేరిట రూ.20 వేలు పెట్టుబడి సహాయం ఊసెత్తకపోవడం రైతులనుమోసగించడమేనన్నారు. ఈయన వెంట ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, స్థానిక సర్పంచ్ రొంగలి వెంకటరావు, ఏ. కొత్తపల్లి సర్పంచ్ చింతల సత్య వెంకటరమణ పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ బిల్లులు చెల్లింపులో చిలక్కొట్టుడు ?

### లబోదిబో మంటున్న లబ్ధిదారులు!!

### చోద్యం చూస్తున్న అధికారులు!

### చర్యతీసుకోవాలని కలక్టర్ ని కోరుతున్న లబ్ధిదారులు,



డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి: మండల కేంద్రంలోని పిటిజీ లకు మంజూరైన గృహాలకు బిల్లులు కావాలంటే సిబ్బంది చేతులు గడపాల్సిందే అంటూ గృహ నిర్మాణ లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.డుంబ్రిగుడ మండలం లోని సిందిపుట్ గ్రామ లబ్ధిదారులు గృహ నిర్మాణ శాఖ సిబ్బంది పెడుతున్న ఇబ్బందులను విలేకరులకు వివరించారు. డుంబ్రిగూడ మండల గృహ నిర్మాణ శాఖ హౌసింగ్ ఏఈ కి చేతి తడిపితే తప్ప బిల్లులు జమ కావటం లేదని గృహ నిర్మాణాలబ్దిదారులు ఆవేదన వ్యక్తపరిచారు. అయితే కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జన్ మన్ పథకం లో భాగంగా గృహాలనునిర్మించుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వాలు ఇచ్చిన రూపాయులు సరిపోక మా ఆస్తులు తాకట్టు పెట్టిన డబ్బులు చాల అప్పుల చేస్తున్నామన్నారు. పేదలకు గూడు సౌకర్యం కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తుంటే అందులో గృహ నిర్మాణ శాఖ సిబ్బంది చేతివాటాలు ప్రదర్శిస్తున్నారని ఇవ్వకపోతే బిల్లులు పెట్టకుండా అనేక ఇబ్బందులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. అలాంటప్పుడు మాకు వచ్చే దాంట్లో వేల రూపాయలు వసూలు చేస్తున్నారని దానివల్ల ఇప్పటికి కొన్ని ఇల్లులు పూర్తికాకుండా ఉండి పోతున్నాయంటూ లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయంపై తక్షణమే అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందించి సదరు అధికారిపై చర్య తీసుకోవాలని లబ్ధిదారులు కోరుచున్నారు.

## కేజీబీవీల్లో ప్రవేశాల కోసం ఈనెల 22 నుండి ఆన్ లైన్లో దరఖాస్తులు స్వీకరణ

### కేజీబీవీ ఇంచార్జ్: బొడ్డు చిన్నమ్మలు



కే కోటపాడు,అస్త్రం ప్రతినిధి: రాష్ట్రంలోని 352 కేజీబీవీల్లో 2025 - 26 విద్యా సంవత్సరానికి గానూ 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8,9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కింతాడ పంచాయతీ శివారు గొల్లల పాలెం లో గల కేజీబీవీ పాఠశాల ఇంచార్జ్ ఎస్ ఓ బొడ్డు చిన్నమ్మలు ఒక ప్రకటనలో బుధవారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయన్నారు.అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ (బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, బి.పి.ఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణింపబడతాయని తెలిపారు. ఈ దరఖాస్తు %ష్ట్రజూం://ఖజూఎస్త్రఎజ.ఖజూఎటంం.ఱఅ%/ సైట్ ద్వారా పొందగలరు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని చెప్పారు. సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడ వచ్చున్నారు. ఏవైనా సమస్యలు, సందేహాలకు 70751 59996, 7075039990 నంబర్లు సంప్రదించాలని చిన్నమ్మలు కోరారు.